క్లుప్తంగా

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం : కేంద్ర ప్రభుత్వం ఇటీవల వివిధ రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించిన నేపథ్యంలో కొనుగోలు సమయంలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. సోమవారం జి.సిగడాం మండల కేంద్రంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జీవన్ చంద్ర, ఎంపీడీఓ గుంటముక్కల రామకృష్ణారావు, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సాహు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



సూర్యనారాయణను పరామర్శిస్తున్న గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల : కొండములగాం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మజ్జి సూర్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటంతో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గొర్లె అప్పలనాయుడు, కలిశెట్టి దాలినాయుడు, గొర్లె ఆనంద్, పాట్నూరు రాంబాబు, పోలిపల్లి రమేష్, దన్నాన సత్యం, అడప గడ్డింనాయుడు ఉన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువకులు

గార: ప్రధాని మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం కె.మత్స్యలేశం(పోర్టు కళింగపట్నం) నిర్వహించిన వైద్య, రక్తదాన శిబిరాలకు చక్కటి స్పందన లభించింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షురాలు మైలపిల్లి లక్ష్మీజనార్దన్, కెప్టెన్ మైలిపిల్లి జనార్దన్, శివ్వాన ఉమామహేశ్వరి, పండి యోగీశ్వరరావు పాల్గొన్నారు.

సమ్మెలో వైద్యులు..

అరకొరగా సేవలు

- పీహెచ్‌సీల్లో దిగువ సిబ్బందే దిక్కు
- పూర్తిస్థాయి వైద్యసేవలు అందక రోగుల పాట్లు



మురపాకలో ఖాళీగా ఉన్న వైద్యాధికారి గది

ఎచ్చెర్ల : పీజీ సీట్ల కోటా తగ్గింపుపై నిరసన, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ) వైద్యులు సమ్మె బాట పట్టడంతో సామాన్యులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందడం లేదు. ఎచ్చెర్ల మండలంలోని ఎచ్చెర్ల, పొన్నాడ పీహెచ్‌సీల పరిధిలో వైద్యులు అత్యవసర సేవలు తప్ప మిగిలిన వైద్యసేవలు అందించక పోవడంతో స్టాఫ్‌నర్సులు, నర్సులు దిగువ స్థాయి సిబ్బందే ఆధారమయ్యారు. చాలా మంది రోగులు వైద్యుల కోసం ఎదురుచూసి వెనుదిరిగారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన..

గార: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు విధులను బహిష్కరణ చేయటంతో చికిత్స కోసం వచ్చిన రోగులు స్టాఫ్‌నర్సు, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్‌ఎంలతో వైద్యం చేయించుకున్నారు. సోమవారం నుంచి రాష్ట్ర వైద్యుల యూనియన్ పిలుపు మేరకు అత్యవసర వైద్యం మినహా సాధారణ సేవలు నిలిపివేశారు. గార మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో డాక్టర్ రమ్య, డాక్టర్ సోనియాలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. 40 మంది ఓపీకి రాగా, కిందిస్థాయి సిబ్బంది పరిశీలన చేసి మందులు అందజేసారు. కళింగపట్నం పీహెచ్‌సీలో డాక్టర్ మౌనిక, శ్రీకూర్మంలో ఇద్దరు వైద్యులు నిరసనల్లో పాల్గొన్నారు.



వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది



గార పీహెచ్‌సీలో నల్లబ్యాడ్జీలతో విధుల్లో పాల్గొన్న డాక్టర్ రమ్య

అత్యవసర సేవలు మినహాయింపు..

శ్రీకాకుళం రూరల్: సింగుపురం పీహెచ్‌సీలో సోమవారం నుంచి వైద్యులు సమ్మెకు దిగారు. అత్యవసర సేవలకు వెసులుబాటు కల్పిస్తూ వృద్ధులు, దివ్యాంగులకు వైద్య సేవలందించారు. మిగిలిన జనరల్ ఓపీ పక్కనపెట్టేసి విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం, గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనంగా అమలు చేయడం, అర్హులైన వైద్యులకు టైమ్‌బాండ్ ప్రమోషన్లు అందించాలని డిమాండ్ చేశారు.

ముంపు సమస్య మంత్రులకు పట్టదా?



ముంపు కాలనీల్లో పర్యటిస్తున్న సీపీఎం నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని కాలనీల ముంపు సమస్య పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ ఎం.గోవర్ధనరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకాకుళం నగరంలో ముంపునకు గురైన డీసీసీబీ కాలనీ, జగన్నాథనగర్, గోవిందనగర్, రామ్ నగర్, ఇందిరానగర్, జగ్గయ్యకాలనీ, వంశధార కాలనీ, తిలక్ నగర్ కాలనీ, కొన్నావీధి తదితర ప్రాంతాల్లో సీపీఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వర్షం పడితే నాగావళి నదికి శ్రీకాకుళం నగరం ఉపనదిగా మారిపోతోందన్నారు. నెలల తరబడి నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎంపీగా గెలిచి ప్రస్తుత కేంద్రమంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం పట్టణ ముంపు సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేసి పట్టణ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను, నాలా పన్ను పేరుతో కోట్లాది రూపాయలు ప్రజల వద్ద నుంచి వసూలు చేస్తోందని, మౌలిక వసతులు మాత్రం కల్పించడం లేదని విమర్శించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.24 కోట్లు వసూలు చేసిందని, 2025లో రూ.29 కోట్లు వసూలు చేసిందని చెప్పారు. ప్రజల వద్ద నుంచి పెద్ద ఎత్తున పన్నులు వసూలు చేసి పూర్తి స్థాయిలో డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించకపోవడం తగదన్నారు. మురుగునీరు దోమలకు, పాములకు ఆవాసాలుగా మారిందన్నారు. నిరంతరం రోడ్లపై నీరు ప్రవహించడంతో రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అండర్ గ్రౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మతులు చేసి, నీటిని డ్రైనేజీల ద్వారా మళ్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.మోహనరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ అమ్మన్నాయుడు, కె.సూరయ్య, ఎస్.అప్పన్న, కె.అప్పారావు, ఎం.ఆదినారాయణమూర్తి, బి.సింహాచలం, బి.కిరణ్, మహేష్, కాలనీ వాసులు సీపాన వెంకట్రావు, బి.రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

జి.సిగడాం: గర్భిణులు, బాలింతలు, కిశోరీ బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఎచ్చెర్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తమ్మినేని లక్ష్మి కోరారు. సోమవారం మధుపాం గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధులు, బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌడీషీటర్‌కు రిమాండ్

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా కేంద్రంలోని డచ్ బంగ్లా వద్ద ఆదివారం రాత్రి రెండు కిలోల గంజాయితో పట్టుబడిన రౌడీషీటర్ బొమ్మలాట హరికృష్ణను ఒకటో పట్టణ పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ ఎం.హరికృష్ణ ఆదివారం రౌడీషీటర్‌ను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అండగా డిజిటల్ బుక్



జి.సిగడాంలో డిజటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జి.సిగడాం: కూటమి పాలనలో అన్యాయానికి గురవుతున్న వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు డిజిటల్ బుక్ భరోసాగా నిలుస్తుందని జి.సిగడాం మండల పార్టీ అధ్యక్షుడు డోల వెంకటరమణ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. సోమవారం జి.సిగడాంలో డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కూటమి నాయకులు కక్షలు, వేధింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధిని గాలిలోకి వదిలేశారని దుయ్యబట్టారు. ఇదేంటని ప్రశ్నిస్తున్న వారిపై రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, ఎంపీటీసీ కీర్తి తవుడమ్మ, కీర్తి సత్యంనాయుడు, సర్పంచ్‌లు పున్నాన అక్కలనాయుడు, గేదెల మల్లిబాబు, తొత్తడి రామారావు, కంది సాయికిరణ్, మాజీ సర్పంచ్‌లు వెలిది సాయిరాం, సువ్వాడ చండీప్రసాద్, ఇల్లాక రాములు, మండల ప్రధాన కార్యదర్శి వాన ప్రమీల, ఐటీ వింగ్ అధ్యక్షుడు చిత్తిరి మోహనరావు, మండల యూత్ అధ్యక్షుడు గేదెల నారాయణరావు, ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి లోపింటి జీవన్‌కుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు ఎర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసిరావు, దకర కృష్ణ, మీసాల కన్నంనాయుడు, బత్తుల చంద్రశేఖర్, తొంద్రోతు సత్తిబాబు, టంకాల సత్యనారాయణ, రాయపురెడ్డి సూర్యనారాయణ, టంకాల రాధానందం తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోండి

ఎచ్చెర్ల : వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు కూటమి పాలనలో వేధింపులకు గురైతే డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు కోరారు. సోమవారం ఎచ్చెర్లలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సీతంనాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, సీనియర్ నాయకులు గొర్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్లలో డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హృదయం..పదిలంగా కాపాడుకుందాం



మాట్లాడుతున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ప్రసాదరావు



హృదయ దినోత్సవంలో పాల్గొన్న వైద్యులు

శ్రీకాకుళం అర్బన్ : చక్కని ఆరోగ్య నియమాలు పాటిస్తే గుండె జబ్బులు నుంచి కొంతవరకు ఉపశమనం పొందవచ్చని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ బర్ల ప్రసాదరావు అన్నారు. సోమవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కిమ్స్ హాస్పిటల్ సారథ్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ హృదయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ గూడేన సోమేశ్వరరావు, లయన్స్ క్లబ్ సెంట్రల్ చైర్మన్ నటుకుల మోహన్, వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడు, యోగా గురువు కరణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళంలోని మెడికవర్ హాస్పిటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ అన్నాజీరావు, డాక్టర్ ఫణీంద్ర డాక్టర్ సూర్యప్రకాశ్, డాక్టర్ సాగరిక ఆధ్వర్యంలో రోగులకు హృదయ ఆరోగ్యంపై సూచనలు అందించారు.

ఫిబ్రవరి 26న పుష్కరిణి ప్రతిష్ట



శేషాచార్యులు స్వామీజీతో ఆలయ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్ : శ్రీకాకుళం పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమలలో నిర్మాణంలో ఉన్న పుష్కరిణికి వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ప్రతిష్టాపన చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు నారాయణ తిరుమలలో శ్రీవారి పుష్కరిణి ప్రతిష్టా మహోత్సవ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖకు చెందిన వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతినిధి శేషాచార్యులు స్వామి మాట్లాడుతూ పుష్కరిణి నిర్మాణంతో ఆలయం పరిపూర్ణత చెందుతుందన్నారు. ప్రతిష్టాపన ఉత్సవంలో లక్ష మంది భక్తుల సమక్షంలో 10 వేల మంది దంపతులతో స్వామివారి బంగారు పుష్పాలతో అర్చనలు జరుతాయని చెప్పారు. ఐదు రోజుల పాటు యజ్ఞాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసు, నిక్కు అప్పన్న, ఈఈ సుగుణాకరరావు, ఇంజినీర్ ధర్మారావు, వరం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అంధవరపు ప్రసాద్, సేవాదళం సభ్యులు పాల్గొన్నారు.

సహజ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యజ్ఞం నిర్వహిస్తున్న యోగులు

రణస్థలం : సహజ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని వక్తలు పేర్కొన్నారు. లక్ష్మీపురం పంచాయతీ పట్నువానిపేటలో సహజ యోగా ధ్యాన మందిరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహజ యోగా ప్రధాత మాతాజీ నిర్మలాదేవికి అభిషేకాలు, సహస్ర నామార్చన, ప్రత్యేక అలంకరణ, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి సహజ యోగులు పాల్గొన్నారు.

మృతుడి వివరాలు లభ్యం

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లాకేంద్రంలో ఆదివారం బొలేరో వాహనం ఢీకొని మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తిని గ్రామస్తులు గుర్తించారని ట్రాఫిక్ ఎస్ఐ మెట్ట సుధాకర్ పేర్కొన్నారు. మృతుడు ఎచ్చెర్ల మండలం సాకివానిపేట గ్రామానికి చెందిన బుడ్డాల రామారావు అని తెలిపారు. పెద్దపాడులోని కుమార్తె వద్ది స్వగ్రామం వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడని ఎస్ఐ పేర్కొన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం



శ్రీకాకుళం కల్చరల్: బలగలో సరస్వతీమాతగా..



బలగ కాలభైరవాలయంలో జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా దంపతులు



బలగలోని బాలాత్రిపుర కాలభైరవాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



శ్రీకాకుళం కల్చరల్: ఉమారుద్రకోటేశ్వరాలయంలో అమ్మవారికి హారతులు



శ్రీకాకుళం కల్చరల్: నానుబాలవీధిలో సరస్వతీ దేవిగా విజయదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: తమ్మినాయుడుపేటలో అసిరితల్లి సమేత లలితా చంద్రమౌళేశ్వర దేవాలయంలో సరస్వతీ దేవి అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: రామలక్ష్మణకూడలిలో హంసవాహనంపై దుర్గామహాలక్ష్మి



శ్రీకాకుళం కల్చరల్: సీపన్నాయుడు పేటలో సరస్వతీ పూజలు



శ్రీకాకుళం కల్చరల్: చిన్మయమిషన్‌లో బొమ్మల కొలువు



శ్రీకాకుళం కల్చరల్: బలగ హరేరామ మందిరంలో సరస్వతీ పూజలు



శ్రీకాకుళం కల్చరల్: తమ్మినాయుడుపేటలో సరస్వతీ పూజల్లో చిన్నారులు



రణస్థలం: కొండములగాంలో అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేట పూజలందుకుంటున్న రాజరాజేశ్వరీ అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతీ దేవి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలు, మంటపాల్లో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.

– సాక్షి నెట్‌వర్క్